క్లుప్తంగా

చిన్నారులకు పలకలు అందజేత



చిన్నారులకు అందజేసిన పలకలు

చిట్యాల: మండలంలోని వెలిమినేడు గ్రామం అంగన్‌వాడీ కేంద్రం- 1 లో చిన్నారులకు ఆ గ్రామానికి చెందిన మంకాల కృష్ణ- లలిత సహకారంతో ఏర్పాటు చేసిన పలకలు, స్లేట్ పెన్సిల్స్, బిస్కెట్లను బుధవారం అందజేశారు. కార్యక్రమంలో మంకాల లక్ష్మమ్మ, మేడి శశింద్రి, అంగన్‌వాడీ టీచర్ పి.రేణుక, ఆయా ఉయ్యాల లింగమ్మ తదితరులు పాల్గొన్నారు.

రాజగోపాల్‌రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలి



ఆందోళన చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

నాంపల్లి: మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని నాంపల్లి మండలంలోని రేవళ్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు బుధవారం ఆందోళన చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొన్‌రెడ్డి వెంకటయ్య, బట్టు శ్రీశైలం, రామస్వామి, చంద్రయ్య, కొండల్, సత్యనారాయణ, లింగారెడ్డి, గైసుల శ్రీను తదితరులున్నారు.

అద్దంకి దయాకర్‌కు మంత్రి వర్గంలో స్థానం కల్పించాలి

నల్లగొండ రూరల్: కాంగ్రెస్ నాయకుడు అద్దంకి దయాకర్‌కు మంత్రి వర్గంలో స్థానం కల్పించాలని మాల మహానాడు జాతీయ కార్యవర్గ సభ్యుడు గోలి సైదులు కోరారు. బుధవారం నల్లగొండలో మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తుంగతుర్తి టికెట్ విషయంలో పార్టీ నిర్ణయం మేరకు కట్టుబడి ఉన్నారని, పార్టీ కోసం ఎంతో కృషి చేశారని తెలిపారు. సమావేశంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు బోగరి విజయ్‌కుమార్, యాదగిరి, లక్ష్మణ్, శివయ్య, శ్రీను, మురళి, అశోక్, రవి, నర్సింహ పాల్గొన్నారు.

వృద్ధ దంపతులిద్దరికీ పింఛన్ అందించాలి

నల్లగొండ టూటౌన్: వృద్ధ దంపతులిద్దరికీ పింఛన్ ఇవ్వాలని సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు సముద్రాల మల్లిఖార్జున్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయనున్న రేవంత్‌రెడ్డి వృద్ధాప్య పింఛన్‌తో పాటు ఆర్టీసీ బస్సుల్లో 50 శాతం ప్రయాణ రాయితీ కల్పించాలని కోరారు.

అంబేద్కర్‌కు ఘన నివాళి



చిట్యాల: అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు



నల్లగొండ: అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎఫ్‌సీఐ ఉద్యోగులు

నల్లగొండ టౌన్: అంటరానితనం నిర్మూలనకు అలుపెరగని పోరాటం చేసిన మహనీయుడు బీఆర్ అంబేద్కర్ అని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ అన్నిమళ్ల కొండల్‌రావు అన్నారు. బుధవారం నల్లగొండలోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో డాక్టర్ అరుంధతి, జిల్లా మలేరియా అధికారి రుద్రాక్షి దుర్గయ్య పాల్గొన్నారు.

నల్లగొండ టౌన్: నల్లగొండలోని అంబేద్కర్ విగ్రహం వద్ద బుధవారం దళిత సంఘాల నాయకులు అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. మహనీయుల ఆశయ సాధన సమితి, తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు బొర్ర సుధాకర్, కత్తుల షణ్ముఖకుమార్, కత్తుల జగన్‌కుమార్, జెడ్పీటీసీ వంగూరు లక్ష్మయ్య, కౌన్సిలర్ మాతంగి సత్యనారాయణ, గోలి ఏడుకొండల్, పెరిక కరంజయ్‌రాజ్, పెరిక ఉమామహేశ్వర్, పోలె జయకుమార్, మాతంగి లింగస్వామి, దాసరి వెంకట్, బకరం శ్రీను పాల్గొన్నారు.

కేవీపీఎస్ ఆధ్వర్యంలో..

నల్లగొండలోని అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ చిత్రపటానికి కేవీపీఎస్ నాయకులు నివాళులర్పించారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి పాలడుగు నాగార్జున, ప్రభావతి, గంజి మురళీధర్, కొండా వెంకన్న, గాదె నర్సింహ, బొల్లు రవీందర్, అంజిబాబు పాల్గొన్నారు.

నల్లగొండ టూటౌన్: నల్లగొండలో నిర్వహించిన అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమంలో బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి పోతెపాక సాంబయ్య, గోలి మధుసూదన్‌రెడ్డి, వీరెల్లి చంద్రశేఖర్, కన్మంతరెడ్డి శ్రీదేవిరెడ్డి, బండారు ప్రసాద్, నిమ్మల రాజశేఖర్ రెడ్డి, వెంకట్, భూపాల్‌రెడ్డి పాల్గొన్నారు.



నాంపల్లిలో..

భారత ఆహార సంస్థ ఉద్యోగుల ఆధ్వర్యంలో..

నల్లగొండ: భారత ఆహార సంస్థ ఉద్యోగుల ఆధ్వర్యంలో బుధవారం డిపో ప్రాంగణంలో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంస్థ అధికారులు ఖైసర్ అలీ, సుకుమార్, సతీష్ రెడ్డి, ప్రశాంత్, రాఘవేంద్ర, శ్రీనివాస్ పాల్గొన్నారు.

చిట్యాలలో..

చిట్యాల: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి అన్నారు. చిట్యాలలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు జడల చినమల్లయ్య యాదవ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి నిర్వహించారు. కార్యక్రమంలో డీసీసీ కార్యదర్శి పోకల దేవదాసు, మాజీ జెడ్పీటీసీ శేపూరి యాదయ్య, మాజీ ఎంపీటీసీ ఎద్దులపురి కృష్ణ, రెముడాల లింగస్వామి, కోనేటి కృష్ణ, ఇబ్రహీం, జిట్ట చంద్రకాంత్, ఏర్పుల పరమేష్, సాగర్ల గోవర్ధన్, ఏళ్ల మల్లేష్, చెరుకుపల్లి శ్రీశైలం పాల్గొన్నారు. అదేవిధంగా చిట్యాలలో అంబేద్కర్ విగ్రహానికి సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, బీఎస్పీ పార్టీ నాయకుడు గ్యార శేఖర్‌లు, శివనేనిగూడెం గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు గొంగ్రు మహేందర్ రెడ్డి, ఎడ్ల మహలింగం నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో సీపీఎం, ప్రజా సంఘాల, బీఎస్పీ నాయకులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

నాంపల్లిలో..

నాంపల్లి: నాంపల్లి మండల కేంద్రంలోని చౌరస్తాలో బుధవారం బీఆర్ అంబేద్కర్ వర్ధంతి నిర్వహించారు. కార్యక్రమంలో నాగరాజు, వేలాద్రి, సైదులు, వెంకటయ్య, రాజు తదితరులున్నారు.

కేతేపల్లి: కేతేపల్లిలో బుధవారం సీపీఎం ఆధ్వర్యంలో బీఆర్ అంబేద్కర్ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్సీ కాలనీ సమీపంలో అంబేద్కర్ విగ్రహానికి ఆ పార్టీ నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ చినవెంకులు, మండల కార్యదర్శి సీహెచ్ లూర్దుమారయ్య, నాయకులు లింగయ్య, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

కట్టంగూర్: మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో, మునుకుంట్ల గ్రామంలో స్వామి వివేకానంద యూత్ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి నిర్వహించారు. సర్పంచ్ గడుసు అనితసుధీర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ గడుసు కోటిరెడ్డి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వివేకానంద యూత్ అధ్యక్షులు ముడుసు నరేందర్, ముడుసు భిక్షపతి, శంకర్, రామలింగయ్య, రాజు, నరేష్, క్రాంతి కుమార్, బాబు, రాంబాబు, రాజు, రాహుల్, ప్రకాశ్, అంగన్‌వాడీ టీచర్స్ రేణుక, రామలింగమ్మ ఉన్నారు.

మర్రిగూడ: అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని కాంగ్రెస్ మండల నాయకుడు రాందాసు శ్రీనివాస్ కోరారు. బుధవారం మర్రిగూడ మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి మాజీ ఎంపీటీసీ వెంకటంపేట బాలయ్య, మాల మహానాడు మండల అధ్యక్షుడు నాగిళ్ల మారయ్య ఆధ్వర్యంలో నివాళులర్పించారు. కార్యక్రమంలో కుక్కడపు ముత్యాలుగౌడ్, పుప్పాల యాదయ్య, ఈద రాములు, జమ్ముల వెంకటేష్‌గౌడ్, పల్లె మల్లేష్, మాదగోని శ్రీను, రమావత్ శ్రీనునాయక్, సిరిపంగి శ్రీనివాస్, యాదగిరి, ముత్తయ్య పాల్గొన్నారు.

మునుగోడు: మునుగోడులో బుధవారం అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు పెరుమాల్ల ప్రమోద్ కుమార్, పెరుమాల్ల ప్రతాప్, ఇండ్ల నాగరాజు, దుబ్బ విజయ భాస్కర్, బోళ్ల సైదులు, ముచ్చపోతుల శ్రీకాంత్, దాసరి సాయి, శిర్గమళ్ల రమేష్, ముచ్చపోతుల పండు, పెరుమాల్ల ప్రణయ్ కుమార్, బెల్లపు రాజు, ఈద ప్రవీణ్, చింతపల్లి శంకర్, గోలి భాను పాల్గొన్నారు.

రామగిరి (నల్లగొండ): తిప్పర్తిలో బుధవారం ఎస్సీ కాలనికి చెందిన దళితులు అంబేద్కర్ వర్ధంతి నిర్వహించారు. కార్యక్రమంలో వంగూరి రవి, ఆదిమూల సురేష్, వంగూరు గిరి, పల్లె నాగయ్య, వంగూరు జానయ్య, పల్లె జానయ్య, కిన్నెర రాము, కిన్నెర అంజయ్య, వంగూరి బన్ని పాల్గొన్నారు.

కనగల్: అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా కనగల్‌లో ఆయన విగ్రహనికి ఎంపీపీ కరీంపాష నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కదారి కృష్ణయ్య, సుంకిరెడ్డి వెంకట్‌రెడ్డి, బల్గూరి వెంకన్న, నామ నాగేష్ తదితరులున్నారు.

శాలిగౌరారం: మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి శాలిగౌరారం మండల ప్రజాప్రతినిధులతోపాటు అంబేద్కర్ ఆర్ట్స్ అసోసియేషన్, ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో నివాళులర్పించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రణీల, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

చండూరు: గట్టుప్పల్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి తహసీల్దార్ లావణ్య నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆర్ఐ సురేష్, సిబ్బంది పాల్గొన్నారు.

నకిరేకల్: నకిరేకల్‌లో బుధవారం కాంగ్రెస్ పార్టీ, దళిత సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి నిర్వహించారు. కార్యక్రమాల్లో బీసీ ఫైనాన్స్ మాజీ చైర్మన్ పూజర్ల శంభయ్య, మేనిఫెస్టో మెంబర్ చామల శ్రీనివాస్, ఎమ్మెల్యే వీరేశం సతీమణి పుష్ప పాల్గొన్నారు. అదేవిధంగా అంబేద్కర్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు మాచర్ల సైదులు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో గాజుల సుకన్య, లింగాల వెంకన్న, పన్నాల రాఘవరెడ్డి, మంగినపల్లి రాజు, నకిరేకంటి నరేందర్, కొండ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



శాలిగౌరారం: అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ప్రజాప్రతినిధులు



రామగిరి: అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దళితులు



నల్లగొండ టూటౌన్: చిత్రపటానికి పూలమాల వేస్తున్న నాయకులు



గట్టుప్పల్ తహసీల్దార్ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న తహసీల్దార్



కనగల్: మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎంపీపీ కరీంపాష



నకిరేకల్: అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



మర్రిగూడలో అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

ప్రజా తీర్పును గౌరవిస్తా

- మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



మాట్లాడుతున్న చిరుమర్తి లింగయ్య

నకిరేకల్: రాజకీయాల్లో గెలుపోటములు సహజమని, ఎన్నికల్లో నకిరేకల్ ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తానని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. బుధవారం నకిరేకల్‌లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తన ప్రాణం ఉన్నంత వరకూ ప్రజల పక్షాన నిలబడతానన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన మేనిఫెస్టోను అమలు చేయాలన్నారు. ఎన్నికల్లో గెలుపొందిన ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో మార్కెట్ చైర్మన్ కొప్పుల ప్రదీప్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్, జెడ్పీటీసీలు మాద ధనలక్ష్మి, తలారా బలరాం, నార్కట్‌పల్లి ఎంపీపీ నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

మద్యం దుకాణం యజమానులకు నోటీసులు

సాక్షి ఎఫెక్ట్..

చండూరు: చండూరు మండల కేంద్రంలో ఓ వైన్స్ యజమానులు మున్సిపల్ అధికారుల అనుమతులు లేకుండా మున్సిపాలిటీకి చెందిన మడిగెల్లో మద్యం దుకాణం ఏర్పాటు చేయడంతో వారికి మున్సిపల్ కమిషనర్ మణికరణ్ బుధవారం నోటీసులు అందించారు. ‘నిబంధనలకు విరుద్ధంగా మద్యం దుకాణం’ శీర్షికన కథనాన్ని బుధవారం సాక్షి దిన పత్రికలో ప్రచురించడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. వైన్స్‌ను మడిగెల నుంచి ఖాళీ చేయాలని ఎక్సైజ్ సీఐ మల్లయ్య సైతం యజమాన్యానికి ఆదేశాలు జారీ చేశారు. అయితే మున్సిపాలిటీ మడిగెల్లో వైన్స్ ఏర్పాటుకు మున్సిపల్ కమిషనర్ సంతకంతో కూడిన అనుమతి లెటర్‌ను ఎక్కడి నుంచి తెచ్చారనే విషయాన్ని అధికారులు బయటకు పొక్కనివ్వడం లేదు. ఆ లెటర్ ఫోర్జరీనా.. లేక కమిషనర్ సంతకం చేశారా అనేది సందిగ్ధంగా మారింది.

ఆర్థికసాయం అందజేత



బాధితుడికి ఆర్థికసాయం అందజేస్తున్న వాసవీ క్లబ్ సభ్యులు

రామగిరి(నల్లగొండ): గడ్డి మిషన్‌లో కట్టలు కడుతుండగా తిప్పర్తి మండలానికి చెందిన శ్రవణ్ చేయి ప్రమాదానికి గురైంది. ఇంటర్నేషనల్ వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో రూ.30 వేల ఆర్థిక సాయాన్ని బుధవారం బాధితుడికి అందజేశారు. ఈ సందర్భంగా ఐవీఎఫ్ జిల్లా అధ్యక్షుడు తేలకుంట్ల శ్రీకాంత్ మాట్లాడుతూ వైద్యానికి రూ.15 లక్షల వరకు ఖర్చవుతుందని దాతలు సహకరించాలని కోరారు.

మొక్కుబడిగా మండల సమావేశం

- సర్వసభ్య సమావేశానికి పూర్తిస్థాయిలో హాజరుకాని అధికారులు, సభ్యులు
- ప్రగతి నివేదికలను అందజేయని అధికారులు

శాలిగౌరారం: మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం మొక్కుబడిగా సాగింది. సమావేశానికి సభ్యులు, అధికారులు పూర్తిస్థాయిలో హాజరుకాకపోవడంతో సమావేశాన్ని నిర్ణీత సమయానికంటే ఆలస్యంగా మొదలుపెట్టారు. సంబంధిత అధికారుల గైర్హాజరుతో కనీసం ఆయా శాఖలకు సంబంధించిన ప్రగతి నివేదికలు అందలేదు. సమావేశంలో ప్రధాన సమస్యలు చర్చకు రాకుండానే పోయాయి. దీంతో పలువురు ఎంపీటీసీలు, సర్పంచ్‌లు అధికారుల నిర్లక్ష్యం తీరును ఎత్తిచూపారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి చర్యలు చేపట్టేలా చూడాలని సమావేశం దృష్టికి తీసుకువచ్చారు.

తాగునీరు, సాగునీటి సరఫరాపై నిలదీత..

శాలిగౌరారం మండలంలో మిషన్ భగీరథ పథకం ద్వారా నేటికీ సరిపడా తాగునీరు సరఫరా కావడం లేదని పలువురు సభ్యులు సభ దృష్టికి తీసుకువచ్చారు. మిషన్ భగీరథ ఇంట్రా ఏఈ రాంబాబు పనితీరు సరిగ్గా లేదంటూ పలువురు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో మండల అధికారులు జోక్యం



మండల సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ గంట లక్ష్మమ్మ

చేసుకొని సభ్యులను శాంతింపజేశారు. అదేవిధంగా సాగునీటి విషయంపై నీటిపారుదలశాఖ ఏఈ రాములు రూ.12 కోట్ల వ్యయంతో చేపట్టిన శాలిగౌరారం ప్రాజెక్టు, అసిఫ్‌నహర్ కాలువ అభివృద్ధి గురించి మాట్లాడుతుండగా ఎంపీటీసీలు, సర్పంచ్‌లు అభివృద్ధి పనుల విషయంపై ప్రశ్నల వర్షం కురిపించారు. అభివృద్ధి ఎక్కడ జరిగిందో క్షేత్ర పరిశీలనకు వస్తారా అని సవాల్ విసిరారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నాలుగున్నరేళ్లుగా మండల సమావేశం దృష్టికి తీసుకువచ్చినా ఫలితం లేకుండా పోయిందని పలువురు సభ్యులు ఆరోపించారు. ఎంపీపీ గంట లక్ష్మమ్మ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో జెడ్పీటీసీ ఎర్ర రణీల, వైస్‌ఎంపీపీ కందుల అనితారెడ్డి, తహసీల్దార్ పాల్‌సింగ్, ఎంపీడీఓ లక్ష్మయ్య, ప్రభుత్వ శాఖల అధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

బీసీలకు సముచిత స్థానం కల్పించాలి

మిర్యాలగూడ టౌన్: తెలంగాణలో ఏర్పాటు కానున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో బీసీలకు సముచిత స్థానాన్ని కల్పించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ కోరారు. బుధవారం మిర్యాలగూడ పట్టణంలోని సంఘం కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర జనాభాలో 54 శాతం ఉన్న బీసీలకు నూతన కేబినెట్‌లో ప్రత్యేక స్థానం కల్పించాలన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం బీసీలకు తీవ్ర అన్యాయం చేసిందని, ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ విజయానికి బీసీలు చేసిన కృషిని గుర్తించి బీసీలకు సముచిత స్థానం కల్పించాలన్నారు. బీసీ డిక్లరేషన్‌ను అమలు చేసి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తానన్న బీసీ కుల గణనను ప్రారంభించాలని కోరారు. బీసీల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వాలు పనిచేయాలని తెలిపారు.



మాట్లాడుతున్న జాజుల లింగంగౌడ్

గ్యారంటీ హామీలను కాంగ్రెస్ అమలు చేస్తుంది



మోహన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డిలను సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

నల్లగొండ: కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీ హామీలను కచ్చితంగా అమలు చేస్తుందని ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి, పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. నల్లగొండ ఎమ్మెల్యేగా కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందడంతో నల్లగొండ పట్టణంలోని వివిధ వార్డులకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు బుధవారం క్యాంప్ కార్యాలయంలో గుమ్మల మోహన్ రెడ్డి, బుర్రి శ్రీనివాస్ రెడ్డి, జెడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్యలను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు బోగరి ఆనంద్, బొజ్జ శంకర్, జూకూరి రమేష్, ఇటికాల శ్రీనివాస్, మొరిశెట్టి నాగేశ్వరరావు, ఇటికాల శ్రీకాంత్, జానీ యాదవ్, నల్లగొండ అశోక్, జూలకంటి సైదిరెడ్డి, పోలె జయకుమార్, వంగాల అనిల్ రెడ్డి, నాగరాజు పాల్గొన్నారు.

సెంట్రల్ ఫోర్స్ సిబ్బందికి వీడ్కోలు

కట్టంగూర్: అసెంబ్లీ ఎన్నికలు పూర్తి కావడంతో ఎలక్షన్ కోడ్ ముగిసింది. ఈనేపథ్యంలో విధుల్లో పాల్గొన్న సెంట్రల్ ఫోర్స్ ఐడీ బీపీ ఫోర్స్ సిబ్బందికి బుధవారం కట్టంగూర్ ఎస్ఐ రాజు శాలువాలతో సన్మానించి, ఘనంగా వీడ్కోలు పలికారు.



సెంట్రల్ ఫోర్స్ సిబ్బందికి వీడ్కోలు తెలుపుతున్న కట్టంగూర్ ఎస్ఐ రాజు